
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
27 సెప్టెంబర్ 2025 పేజీలు : 08 శనివారం



## శ్రీ సరస్వతి దేవి
# సకల విద్యల ప్రదాయిని




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి వి.గిరికృష్ణ, దేవస్థాన చైర్మన్ ఒట్టూరు సురేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# 120 ఎకరాలు వరిపైరు నీటిపాలు
## ఎల్లార్ అగ్రహారంలో..



- కోతల కోసే సమయంలో చెరువు నీరు విడుదల చేసిన వైనం
- రైతుల పంటకు వచ్చిన కోతను పట్టించుకోకుండా కొందరు చేపలు పట్టుకునేందుకు నీరు విడుదల చేశారు
- ఇరిగేషన్ ఏఈ చెప్పినా.. వినని టీడీపీ నాయకులు ఈ చర్యకు పాల్పడడంపై రైతుల ఆందోళన
- ఆరుగాలం పండించిన పంట నీటి పాలైందని కన్నీరు పెడుతున్న రైతులు

**జలదంకి, మేజర్‌న్యూస్ :**

జలదంకి మండలం ఎల్లార్ అగ్రహారం గ్రామంలో కొందరు టీడీపీ నాయకులు తమ స్వార్థం కోసం రైతులకు చెందిన 120 ఎకరాల వరి పైరును బలి తీసుకున్నారు. ఎల్లార్ అగ్రహారం చెరువు పరిధిలో రైతులు వరి సాగు చేయగా.. ప్రస్తుతం పంట కోత దశలో ఉంది, అయితే గ్రామంలో టీడీపీ నాయకులు గుర్రం ప్రవీణ్, గొట్టుపాటి శ్రీధర్, రాయిపాటి మోహన్‌రావు చెరువులో చేపలు పట్టుకునేందుకు చెరువులో నీటిని రైతులకు గాని అటు అధికారులకు గానీ తెలపకుండా చెరువు తూమును ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో ఒకసారిగా చెరువులోని నీరు ప్రస్తుతం కోత దశలో ఉన్న 120 ఎకరాల పంట మీద పడడంతో పంట నేల వారి మునిగిపోయింది. దీంతో బాధ్యత రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. చెరువు తూము ఎత్తిన అనంతరం తాము ఇరిగేషన్ ఏఈ మాల్యాద్రికి సమాచారం అందించడంతో ఆయన వచ్చి రైతుల కష్టాలు గమనించి చిరుతూమును నిలుపుదల చేసే ప్రయత్నం చేశారు. అయితే టీడీపీ నాయకులు మాత్రం అధికారిని సైతం లెక్కపెట్టకుండా మేము చెరువు నీటిని వదిలేదే.. మీకు దిక్కున -మిగతా 2లో







# శ్రీవారి సేవలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం ఉదయం మలయప్పస్వామి సింహవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారి సేవలో కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మ, విష్ణు, శివాత్మకమైన నరసింహస్వామి రూపంలో ఉన్న మలయప్పస్వామి పరాక్రమానికి ప్రతీకగా భావించే సింహ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు తన్మయత్వం చెందారు.

## ప్రజా సంక్షేమమే..
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- జీఎస్‌టీ 2.0తో ప్రజలకు, వ్యాపారులకు మేలు
- ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో 5వ రోజు అవగాహన కార్యక్రమం
- క్షేత్రస్థాయిలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. జీఎస్‌టీ 2.0తో అన్నింటా రేట్లు తగ్గి -మిగతా 2లో

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో బ్యాంకర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వివిధ వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు సహకారం అందించాలన్నారు. రైతులకు సమయానుకూలంగా వారి అవసరాలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు రొటావేటర్లు, కల్టివేటర్లు, స్ప్రేయర్లు, కట్టర్స్, లెవలింగ్ బ్లేడ్స్ మొదలైన వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలుకు రుణాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ పరికరాల ద్వారా రైతుకు వ్యవసాయ పనుల సులభతరంతో పాటు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. జిల్లాలో వున్న 70వేల ఎకరాల సాగులో లేని భూమిని సాగులోనికి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమన్న కలెక్టర్, ఇందుకు బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలన్నారు. చిరువ్యాపారులకు ప్రధానమంత్రి ముద్రా యోజన రుణాలు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబనకు రుణాలు మంజూరు చేయాలన్నారు. విద్యారుణాలను విరివిగా మంజూరు చేసి విద్యార్థులకు చేయూతనివ్వాలన్నారు. రైతులకు సిసిఆర్ కార్డులను త్వరగా మంజూరు చేయాల న్నారు. పిఎం సూర్యఘర్ పథకాన్ని ప్రోత్సహిం చేలా రుణాల ఇవ్వాలన్నారు. ఈ పథకంపై స్వయం సహాయక మహిళలకు పూర్తిగా అవగాహన కల్పించాలని డిఆర్డిఏ పీడిని ఆదేశించారు. ప్రభుత్వాలు ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. తొలుత గత సమావేశంలో చర్చించిన వివిధ అంశాల పురోగతిని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మణిశేఖర్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వ్యవసాయ రంగంలో రైతుల యంత్ర పరికరాల వినియోగం, వాటి ఉప యోగాలు, కొనుగోలు ధర మొదలైన వివరాలతో కూడిన ప్రజంటేషన్‌ను జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి వివరించారు. తక్కువ సమయంలోనే వ్యవసాయ యంత్ర పరికరాల వినియోగం, లాభాలపై పూర్తి సమాచారంతో ప్రజెంటేషన్ ఇచ్చిన వ్యవసాయశాఖ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మణిశేఖర్, నాబార్డు డిడిఎం బాబు, డిఆర్‌డిఏ పీడీ నాగరాజాకుమారి, మత్స్య, పశుసంవర్ధకశాఖల జెడిలు శాంతి, రమేష్‌నాయక్, ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# 38 డివిజన్‌లో పర్యటించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 38వ డివిజన్ అరవింద నగర్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శుక్రవారం పర్యటించారు. ఫిర్యాదు మేరకు డ్రైను కాలువలో మురుగునీరు ప్రవహించేందుకు అడ్డంకులు లేకుండా పూడికతీత చేపట్టమని సంబంధిత సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సర్వేయర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

సామాన్య ప్రజలకు ఊరట దక్కు తోందని చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యు లు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జీఎస్‌టీ 2.0 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం ఐదో రోజు శుక్రవారం నెల్లూరు సిటీ పరిధిలోని సంతపేట నాలుగు కాళ్ల మండపం సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారుల కు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్‌టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించారు. జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. దీని ద్వారా ప్రజల పొదుపు పెరుగు తుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్‌టీ.. నేడు 2 స్లాబులకు తీసుకురావడం గొప్ప విషయమన్నారు.

కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలను తగ్గించిందన్నారు. పాల ఉత్పత్తులు, హార్డ్‌వేర్, బ్యూటీ ప్రోడక్ట్స్, నిత్యావసరాలు వంటి అన్ని రకాల వస్తువులు తగ్గడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. జీఎస్‌టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి సీతారామన్ నిర్ణయాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వంటివారు సమర్థించి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, మంత్రిగా నారాయణను గెలిపించిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గిఫ్ట్ జీఎస్‌టీ 2.0 అని వెల్లడించారు. మొబైల్స్, టీవీలు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్ వంటి అన్ని వస్తువుల ధరలు తగ్గుదలతో ప్రజలకు అందుబాటు లోకి వచ్చాయన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్‌టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలా మనీ పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, కనకేశ్వరావు, వినయ్, కిషోర్ సింగ్, జాన్ డేవిడ్, వాసు, కుక్క ప్రభాకర్, ఝాన్సీ, చైతన్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్లార్ అగ్రహారంలో 120 ఎకరాల

# వరిపైరు నీటిపాలు





*(మొదటి పేజీ తరువాయి)*


చోట చెప్పుకోండి.. అని బెదిరించారని రైతులు వాపోతున్నారు. బాధిత రైతులు మాట్లాడుతూ.. తాము కూడా గత ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి ఎమ్మెల్యేను గెలిపించుకున్నామన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా.. గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే సూచనల మేరకు జలదంకి సొసైటీ చైర్మన్ అప్పలనాయుడు మా గ్రామానికి వచ్చి రైతుల కష్టాలను చూసి చలించిపోయాడన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు వివరించి చిరుతూమును నీరు రాకుండా నిలుపుదల చేయించి మీకు జరిగిన నష్టాన్ని కూడా ఎమ్మెల్యే వివరిస్తానని చెప్పారన్నారు. అయితే అతను వెళ్లిన అనంతరం ఇంతవరకు మా గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికే పంట నీటమునిగి మొలకలు కూడా వస్తున్నాయని, 100 శాతం పంట పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం ఉందన్నారు. దేశానికే అన్నం పెట్టే రైతు పరిస్థితి ఇంత దయనీయంగా ఎందుకు మలుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా వర్షాలు వస్తే పంట నీట మునుగుతుందని.. అది ప్రకృతి వైపరీత్యం అవుతుందని, కానీ ఇక్కడ మాత్రం ముగ్గురు వ్యక్తులు చేపలు పట్టుకునేందుకు వారి స్వార్థం కోసం మమ్మల్ని బలి చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. మాకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తోపాటు, సీఎం దృష్టికి కూడా తీసుకువెళ్తామన్నారు. మాకు జరిగిన అన్యాయానికి 100 శాతం నష్టపరిహారం అందించాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం కోతల కోయాలంటే పొలాల్లోకి వరికోత యంత్రాలు, ట్రాక్టర్లు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.

## 41వ డివిజన్లో కేఎస్ఆర్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని 41వ డివిజన్ శివగిరి కాలనీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణ లింగేశ్వరస్వామి గుడి సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, డివిజన్ అధ్యక్షుడు ఉచ్చూరు సురేష్, తంజావేరు వేణు, కొండిశెట్టి సతీష్, గఫూర్, గౌసియా, ఖాన్, మస్తాన్, రాజేష్, రాజశేఖర్, వెంకటేశ్వర్ల ఆచారి పాల్గొన్నారు.

## మాతా అన్నపూర్ణేశ్వరి - ఆకలి బాధలు తీర్చే తల్లి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసిన శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి భువనేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అద్భుతమైన అలంకారాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. సాయంత్రం 7 గంటల సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# నకిలీ క్రైమ్ బ్రాంచ్ సీఐని అరెస్ట్ చేసిన పోలీసులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** క్రైమ్ బ్రాంచ్ విజయవాడ సీఐ అని పోలీస్ యూనిఫామ్ ధరించి మరి కొంతమందితో కలిసి ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని వేదయపాలెం పోలీసులు గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ముద్దాయిల యొక్క వివరాలను వేదయపాలెం సీఐ కే.శ్రీనివాసరావు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. నెల్లూరులోని న్యూ మిలిటరీ కాలనీలో నివాసముంటున్న దేవళ్ళ సాయి కృష్ణ (28) తను క్రైమ్ బ్రాంచ్ సీఐ విజయవాడ అని చెప్పి ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఫిర్యాదుదారుడు, మరికొందరు దగ్గర అధిక మొత్తంలో సుమారు 51 లక్షల రూపాయలు డబ్బులు ఆన్‌లైన్‌లో లావాదేవీలు, నగదు రూపంలో వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించకుండా, తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు పై అనుమానం వచ్చి విచారించగా అతను ప్రభుత్వ ఉద్యోగి కాదని తెలిసి అతని వలన మోసపోయినట్లు తెలుసుకొని ఫిర్యాదుదారుడు తుపిలి వినోద్ కుమార్ 24-09-2025 బుధవారం వేదయపాలెం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ పర్యవేక్షణలో వేదయపాలెం పోలీసులు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులు దేవళ్ళ సాయికృష్ణ, దేవళ్ళ పోలయ్యలను నెల్లూరు రూరల్ మండలం తెలుగంగ ఆఫీస్ ఎదురుగా రాయల్ రెసిడెన్సి సమీపాన గల ప్రదేశం వద్ద వారిని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి నకిలీ ఐడి కార్డులు, బ్రౌన్ కలర్ షూస్ మూడు జతలు, పోలీస్ యూనిఫామ్‌తో తీసుకున్న ఫోటో, స్టెతస్కోప్-2, నకిలీ నెంబర్ ప్లేట్లు, ఈపీఎఫ్ అను



పేరు కలిగిన బ్రౌన్ కలర్ బెల్ట్, బ్యాడ్జి, నలుపు రంగు ఏవైన్ స్కూటీ, పింక్ కలర్ ఏపీ 39 డిఎ 8974 నెంబర్ గల వెస్ప స్కూటీ, ఏపీ 39 ఎస్టి 9999 నెంబర్ గల బిఎండబ్ల్యూ వంగ పువ్వు రంగు కారు, ఏపీ 39 ఎస్ఎస్ 1 నెంబర్ గల రాయల్ ఎన్ఫీల్డ్ బ్లాక్ బైక్, ఏపీ 39 ఎస్ఎస్ 8055 నెంబర్ గల కవాసకి నింజా బైక్‌లను తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం వారిని కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ వివరించారు. అదేవిధంగా తమ సర్కిల్ పరిధిలో ఎవరైనా వివిధ రకాలుగా ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటివారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. కేసును చేయించడంలో ప్రతిభ కనబరిచిన వేదయపాలెం పోలీస్ స్టేషన్ సీఐ కె.శ్రీనివాసరావు, ఎస్ఐ ఏ.శ్రీనివాసరావు, ఈ కేసులో పాల్గొన్న సిబ్బందిని జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, డీఎస్పీ సింధు ప్రియా ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే ఎన్ఎస్ఏటి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నారాయణ స్కాలర్షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎన్ఎస్ఏటి)ను నిర్వహిస్తున్నామని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ

## నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం గుంటూరు నగరంలోని పట్టాభిపురం నందుగల నారాయణ సిఓ స్కూల్లో సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 5వ తేదీ, మరియు 12వ తేదీలలో రెండు విడతలుగా నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఎన్ఎస్ఏటి ప్రతిభా పరీక్షను నిర్వహిస్తునామన్నారు. పరీక్షకు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారని అందుకు అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఆప్టిట్యూడ్ టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. 5వ తరగతి నుంచి 10వతరగతి వరకు చదివే విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని, మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టులలో పరీక్ష జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో స్కూల్ ప్రిన్సిపాల్, కోర్ డీన్, ఏజీఎంలు కోఆర్డినేటర్లు ఏవోలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక మహిళ గర్భం దాల్చినప్పటి నుండి వెయ్యి రోజులు ఐసీడీఎస్ సంరక్షణ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ పరిధిలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని శుక్రవారం వెంగల్‌రావు నగర్ సెక్టార్ పరిధిలోని ఎన్‌బిటి కాలనీ యూహెచ్‌సి నందు ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే 1000 రోజులు సంరక్షణ ఒక మహిళా గర్భం దాల్చినప్పటి నుండి డెలివరీ అయి బిడ్డకు రెండు సంవత్సరాలు వయసు వచ్చేంతవరకు ఆ మహిళ జీవితంలో అవి బంగారు రోజులుగా పరిగణించుకోవాలని తెలియజేయడం జరిగింది. గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా తల్లిపాలు, అనుబంధ ఆహారం గురించి వివరించారు. పిల్లల్లో లోప పోషణ నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి కుటుంబంలో పురుషులు భాగస్వామ్యంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే న్యూట్రిషన్ ఫుడ్, అంగన్వాడి



ఫుడ్‌స్టాల్ ఏర్పాటు చేసి బాలింతలకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రీనాభారతి, సీఈఓ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఏ.రాజేశ్వరి, నాయకులు బెజవాడ మేఘనాథ్ సింగ్, హజరత్ నాయుడు, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని హరిణి హోటల్, హరిణి క్యాటరింగ్ అధినేత సిపి, పెంచలయ్య ఆధ్వర్యంలో నెల్లూరు

## ఆశ్రమంలో పిల్లలకు విద్యాసామాగ్రి పంపిణీ

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సూచనలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్న ధ్యేయంతో స్థానిక బివి నగర్‌లోని వాత్సల్య అనాధాశ్రమంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఇతర విద్యాసామాగ్రి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ప్రజల అభిమానాన్ని పొందిన ఎమ్మెల్యే కోటంరెడ్డి జన్మదిన్నాన్ని సందర్భంగా తన వంతు బాధ్యతగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఎమ్మెల్యే నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాటరింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## మాతమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలోని మాతమ్మ తల్లిని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయానికి ఇచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాతమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## తన గురువు ఉద్యోగ పదవి విరమణలో మన్నేటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి డిగ్రీ కాలేజీలో పనిచేస్తున్న ఫిజిక్స్ లెక్చలర్ నరసింహారెడ్డి ఉద్యోగ పదవి విరమణ కార్య క్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి. తన గురువుని ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు. నెల్లూరు జిల్లాకు దూర ప్రాంతమైన ఉదయగిరి డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్నటువంటి ఆకుల నరసింహారెడ్డి గతంలో డిగ్రీ కళాశాలలో బీఏ బీకాం తప్ప మరో కోర్స్ ఉండేది కాదని ఆయన ప్రోత్సాహం వల్లనే ఉదయగిరికి డిగ్రీ కళాశాలకు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ బీకాం కామర్స్ మొదలైన కోర్సులు తీసుకొచ్చి వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహించడం జరిగిందని మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. తను పాఠాలు చెప్పిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. తన గురువు ఉద్యోగ పదవి విరమణ అనంతరం తన శేష జీవితం సజావుగా గడపాలని కోరుకున్నట్లు తెలిపారు. తనకు పాటలు చెప్పిన గురువుకు ఈ విధంగా సన్మానం చేయడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి గంగాధర్ మరియు నారాయణరెడ్డి గాజుల రంతుజాని, మట్ల రామయ్య లక్ష్మయ్య ప్రసాదు నాగేంద్ర అంకయ్య మట్ల వెంకటేష్ వెంగళరావు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠంకియాన్స్ పుట్టినరోజు వేడుకలు




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం గౌరవరం గ్రామంలో టిడిపి యువనేత వైకుంఠం సూర్య కుమారుడు వైకుంఠం కియాన్స్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కంటే శ్రీనివాస్, మండల జనసేన నాయకులు జయప్రసాద్, ఎం.కృష్ణ, టిడిపి నేత కంటే శ్రీనివాస్ వైకుంఠం కియాన్స్‌ను ఆశీర్వదించారు.

## రేవూరులో పొలంబడి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రేవూరు గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఇండి గ్యాప్ శుక్రవారం పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులని ఉద్దశించి నెల్లూరు జిల్లా ఇండి గ్యాప్ పొలంబడి ఈవాల్యుయేటర్ విజయకుమార్ మాట్లాడుతూ.. రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇండి గ్యాప్ పొలంబడి లోని ప్రాముఖ్యత, దీని ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు, స్కోప్ సర్టిఫికెట్‌ల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏడీఏ ఈ.శైలజకుమారి, జ్డబీఎన్ఎఫ్ ఐసీఆర్పీ వెంకటేశ్వర్లు, ఏఈఓ కె.కృష్ణవేణి, వీఏఏ ఎం.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం వంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

## కొండ్లపూడిలో స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొండ్లపూడి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ అర్షద్ హుస్సేన్, డాక్టర్ యూసఫ్ అలీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన స్త్రీబి శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, ప్రస్తుతం కలుషితమైన ఆహార పదార్థాలు తినడం ద్వారా మహిళలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, ప్రభుత్వం వారు నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చునని, ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే తద్వారా ఇల్లు, గ్రామం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు. గతంలో క్యాన్సర్ పేషెంట్లు అరుదుగా ఉండేవారని కానీ ప్రస్తుతము గ్రామాలలో అనేకమంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తాను గమనించానని ఈ పరిస్థితుల నుండి బయటపడేందుకు తరచుగా వైద్య ఆరోగ్యశాఖ వారు నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొనుట ద్వారా ఆదిలోనే ఈ వ్యాధి నుండి బయట పడవవచ్చునని, సమాజంలో బాల్య వివాహాలను అరికట్టుట ద్వారా స్త్రీలకు కలిగే అనేక రుగ్మతల నుండి కాపాడు వచ్చునని, పౌష్టికాహార ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బట్టేపాటి అశోక్, ఎంపీహెచ్ఈఓ బి.పెంచలయ్య, ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య కార్యకర్తలు మురళి, సోఫియా, అనురాధ, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు ఎఫ్‌డిపి సిబ్బంది పాల్గొన్నారు.

# కామాక్షితాయిని దర్శించుకున్న సంయుక్త కమిషనర్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెం మండలం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం నందు నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారం సందర్భంగా దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ శుక్రవారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఆలయ మర్యాదలతో అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం అతిథులు ఆలయ ప్రదక్షిణం చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అతిధిలు గోత్రనామాలతో శ్రీ మల్లి కార్జున స్వామి వారికి సహస్రనామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మ వారికి ఖడ్గమాల పూజ శ్రీలక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహిం చారు. తదుపరి దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి వారిని శేషవస్త్రంతో సత్కరించి, శ్రీవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

# ఆర్టీసీ విలీనంతో కార్మికులకు ఒరిగిందేమీ లేదు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా కార్మికులకు ఒరిగిందేమీలేదని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఉదయగిరి డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ 10వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2017 చేపట్టిన వేతన సవరణ వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. 20శాతం ఉన్న హెచ్ఆర్ఏ 16శాతానికి తగ్గించారన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు సరైన పద్ధతిలో న్యాయం చేయకపోవడంతో కార్మికులంతా కూటమి ప్రభుత్వాన్ని ఆదరించారన్నారు. వారు కూడా అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా సమస్యలు పరిష్కరిం చడంలో కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన స్త్రీశక్తి పథకంతో కార్మికులకు పనిభారం పెరిగిందన్నారు. 54 మంది ఎక్కాల్సిన బస్సులో 110మంది ఎక్కుతున్నారన్నారు. దీంతో టిక్కెట్లు ఇవ్వడంలో పొరపాట్లు దొర్లి ఇప్పటివరకు రాష్ట్రంలో 72మంది కండక్టర్లు సస్పెండ్‌కు గురయ్యారన్నారు. స్త్రీశక్తి పథకానికి సంబంధించి కాగితాల్లో ఆదాయం కనిపిస్తుందన్నారు. పలు డిపోలు ఆయిల్‌కు కూడా డబ్బులేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రాజశేఖర్, ఏ.కృష్ణయ్య, యస్థానిబాషా, రవి, కాకు వెంకటయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పండ్లు, రొట్టెలు పంపిణీ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లో తల్లులు రోగులకు పండ్లు, రొట్టెలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ కో-ఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు, జనసేన రాష్ట్ర నేత సుందర రామిరెడ్డి, మోగరాల సురేష్, దారా మల్లి, బ్రహ్మారెడ్డి, రఘురామయ్య, మునిశేఖర్ నాయుడు, ఆకుల రాజేష్, జంగం సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, షరీఫ్, శీను, చరణ్, భాష, శ్రీనివాసులు, అనుమల విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జీఎస్టీ పాలసీ సామాన్యులకు ఊరట



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నూతన జీఎస్టీ పాలసీ సామాన్యులకు ఊరట కలిగిస్తుందని వింజమూరు తెలుగుదేశం మండల కన్వీనర్ గూడానర్సారెడ్డి కో కన్వీనర్ మంచాల శ్రీనివాసులు నాయుడులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ విధానం వల్ల సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే అన్ని వస్తువుల ధరలు తగ్గాయని దాంతో అవసరమైన వస్తువులు కొనుగోలు చేసే అవకాశం లభించిందన్నారు. జిఎస్టి ద్వారా విలాస వస్తువులను కొనుగోలు చేసే శక్తి లేని మధ్య తరగతి సామాన్య కుటుంబాలకు చెందిన వారికి వరంగా మారిందని తెలిపారు అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకంలోని మొట్టమొదటి హామీ మెగా డీఎస్సీనీ ప్రకటించి 16347 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఆ ప్రక్రియలో భాగంగానే గురువారం రాజధాని నగరంలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొట్టమొదటి సంతకం చేసిన మెగా డీఎస్సీ సకాలంలో ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేయడం కూటమి ప్రభుత్వం యొక్క ఘనత అని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొనడం సంతోషదాయకమన్నారు. ఎమ్మెల్యే మన ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అనుకున్న విధంగా అమలు చేస్తూ వస్తుందని తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని రజక సంఘం అధ్యక్షులు మాచర్ల గురవయ్య పేర్కొన్నారు. శుక్రవారం వరికుంటపాడు బస్టాండ్ సెంటర్లో రజక సంఘ అధ్యక్షులు మాచర్ల గురవయ్య అధ్యక్షతన రజక సంఘం నాయకులు తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మాచర్ల గురవయ్య మాట్లాడుతూ.. సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహనీయురాలని సమాజానికి ఆమె సేవలను గుర్తు చేశారు.రజకుల ఆశయాల సాధనల కోసం ఎదిరించి పోరాడి ఎన్నో అవమానాలను తట్టుకొని నిలబడి మాకు సమాన హక్కులు కల్పించాలంటూ ప్రభుత్వాలపై విరుచుకుపడ్డ నిప్పు కనిక మన చాకలి ఐలమ్మ అనీ పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి రజకులకు రావలసిన రాయితీలను వెంటనే విడుదల చేయాలని అలాగే రజకుల పై జరిగే దాడులని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచర్ల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు యాదగిరి హాజరత్, సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు యాదగిరి ప్రసాద్, యాదగిరి తిరుపాలు, రాయల్లా మహేష్, మాచర్ల బ్రహ్మయ్య, పెర్ణంపాటి గురవయ్య, వీర శేఖర్, రజక ఉద్యోగులు యువత పాల్గొన్నారు.

# విద్యా వనరుల కేంద్రానికి చేరిన సైన్స్ కిట్టు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు 6 నుంచి 10వ తరగతి వరకు సైన్స్, గణితం ఇట్లు మండల విద్యావనల కేంద్రానికి వచ్చినట్లు ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం సెమిస్టర్ బుక్స్ వస్తాయని తెలిపారు. స్కూలు పున ప్రారంభించిన తర్వాత ప్రధానోపాధ్యాయులకు అందజేస్తామని తెలిపారు.



# స్మార్ట్ స్ట్రీట్ పైలెట్ ప్రాజెక్టును సందర్శించిన అధికారులు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ నెల్లూరుకు విచ్చేసిన సందర్భంగా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌తో కలిసి స్థానిక మైపాడు రోడ్డు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ పైలెట్ ప్రాజెక్టును శుక్రవారం సందర్శించారు. పట్టణ పురపాల శాఖ మంత్రి పి.నారాయణ ఆలోచనల మేరకు వీధి వ్యాపారస్తులకు ఆర్థిక ఉన్నతిని కల్పించే దిశగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు నిర్మాణ పనులను మెప్మా పీడీ పరిశీలించి వివిధ అంశాలను కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. కంటైనర్లను దుకాణాలుగా రూపొందించడం, పార్కింగ్ వసతి, డైనింగ్ సదుపాయం, పచ్చదనం, పరిశుభ్రత తదితర అంశాలతో స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్ట్ ఆసక్తికరంగా ఉందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం, ప్రాజెక్టు పూర్తి అయితే ఎంతమంది లబ్ధిదారులకు మేలు చేకూరుతుంది, స్మార్ట్ స్ట్రీట్ పైలెట్ ప్రాజెక్టు నిర్వహణ తదితర అంశాలను మెప్మా ఎండి కార్పొరేషన్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలారాణి, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాతాశిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని పిహెచ్‌సి కేంద్రాల్లో మాతా శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో మాతా శిశు మరణాలు సబ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 2025 గత జూలై, ఆగష్టు నెలలలో సంభవించిన 1 మాతృమరణం, 9 శిశు మరణాలకు గల కారణాలు, లోపాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని గుర్తించి త్వరిత గతిన నమోదు చేయాలని, అన్నీ రకాల పరీక్షలు తప్పని సరిగా చేయాలని హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి, గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆటంకం లేకుండా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత ఆరోగ్యపర్యవేక్షకురాలుకు పూర్తి భాధ్యత అప్పగించవలసిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగే లాగా ముందస్తు ప్రణాళిక రూపొందించు కోవాలని, అర్హులైన ప్రతి గర్భిణీ స్త్రీకి, బాలింతకు జెఎస్‌వై, జెఎస్ఎస్‌కె పథకాలు క్రింద లబ్ధి చేకూరేలాగా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఏ తల్లి, బిడ్డ కూడా రక్త హీనత వలన, సకాలములో వైద్య సేవలు అందక మరణించినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందిపైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కమిటీ సమీక్ష సమావేశంలో డాక్టర్ పరిమళ డిసిఎస్, డాక్టర్ గీతాలక్ష్మి హెచ్ఓడి(గైనిక్) జిజిహెచ్, డాక్టర్ విజయ్ అనస్తీషియా ప్రొఫెసర్, డాక్టర్ జి.గ్రేస్ ప్రియాంక అనస్తీషియా అసోసియేట్ ప్రొఫెసర్ ఏసిఎస్ఆర్ మెడికల్ కాలేజీ, డాక్టర్ ఏ.ఉమా మహేశ్వరి డిఐఓ, జిజిహెచ్ పిడియాట్రీషన్స్, డాక్టర్ రామ్ కిషోర్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ఎం.రమేష్ డిపిఎంఓ, కె.కనకరత్నం డెమో, టి.అరుణ సిడిపిఓ నెల్లూరు, జ్యోతి సిహెచ్ఓ, మార్గ్రెట్ డిఎస్ఓ, వి.ప్రేమలత ఎంపిహెచ్ఎస్ (ఎఫ్), సంబంధిత వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఊటుకూరులో స్వస్త నారి స్వశక్త్ పరివార్ అభియాన్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీలో వైద్య మరియు ఆరోగ్య సిబ్బందితో కలిసి, మహిళల సంపూర్ణ ఆరోగ్యం కొరకు 'స్వస్త్ నారి-సశక్త పరివార్ అభియాన్' (ఆరోగ్యవంతమైనమహిళ-శక్తి వంతమైన కుటుంబం) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా వైద్య ఆరోగ్య ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం వైద్యాధికారి మస్తాన్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న వైద్య శిబిరాలు వలన మహిళల్లో వివిధ రకాలైన వ్యాధుల గురించి అవగాహన కల్పించి, వైద్య చికిత్సలు చేయటం జరుగుతుందని, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు శిబిరంలో ముఖ్యంగా ఎత్తు వయసుకు వచ్చిన బాలికలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలను గురించి తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొడ్డా వెంగమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొండయ్య, బీజేపీ మండల అధ్యక్షులు మధు యాదవ్, రమేష్, సిహెచ్ఓ సక్కుబాయి హెచ్ఈ వెంకటసుబ్బయ్య సూపర్వైజర్ వెంకటరెడ్డి లీలమ్మ ఎంఎల్‌హెచ్ పి.సునీత, జానకి, ఏఎన్ఎంలు, మానస, విజయశ్రీ, అరుణ, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అమ్ములు, లక్ష్మమ్మ, నయోమి, అంగన్వాడి కార్యకర్తలు విజయ, శుభరత్నమ్మ, చెన్నమ్మ, రాధా, సుజాత, స్వచ్ భారత్, పుల్లయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిధుల పరిమితిని పెంచేలా సాఫ్ట్‌వేర్ మార్పు చేయాలి : కాకర్ల

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మురుగు కాలువల నిర్మాణానికి నిధుల పరిమితి పెంచేలా సాఫ్ట్‌వేర్‌ను మార్పు చేయాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శుక్రవారం అసెంబ్లీలో తమ గళాన్ని విప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి నిధులతో ఏర్పాటు చేసే సిమెంట్ రోడ్ల పక్కనే మురుగు కాలని నిర్మాణానికి సాఫ్ట్‌వేర్‌లో పరిమితి రూ.లక్ష వరకు మాత్రమే ఉందన్నారు. ఆ నిధులతో రోడ్డుకు ఇరువైపులా 23 మీటర్లు, ఒకవైపు చేపడితే 45 మీటర్లు మాత్రమే మురుగు కాగా నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. వంద మీటర్ల మురుగు కాలువ నిర్మాణానికి రూ.4 లక్షల వరకు నిధులు అవసరమవుతాయన్నారు. దీంతో సిమెంట్రోడ్ల నిర్మాణంతోపాటు డ్రైయిన్ల నిర్మాణం సాధ్యం కావడంలేదన్నారు. నిధుల పరిమితిని రూ.5 నుంచి రూ.50 లక్షలలోపు పెంచడంతోపాటు అంగవాడీ భవనాలు, పాఠశాలల ప్రహారీల నిర్మాణం కోస నిధుల వ్యయాన్ని పెంచాలన్నారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం నుంచి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. సాఫ్ట్ మార్పుకు శ్రీకారం చుడితే మాలాంటి వెనుక బడిన నియోజకవర్గాలకు ఉపయోకరంగా ఉంటుందన్నారు.



# మెగా డీఎస్సీ గర్వకారణం : ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మెగా డీఎస్సీ ద్వారా పదహారువేల మందికి పైగా ఉద్యోగ కల్పన కల్పించడం గర్వకారణం అని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలో నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆనందంగా ప్రసంగించారు. డీఎస్సీ ఏర్పాటు తొలి సంతకం పై వివరనాత్మకంగా ప్రసంగించారు. మీకు ఉద్యోగాలు కల్పించి, మీ కుటుంబాలకు అండగా నిలిచానని విద్యార్థుల భవిష్యత్తును మీరు తీర్చిదిద్దాలని, సందేశం ఇచ్చారు. ఉద్యోగాల ఫలితంగా సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న మీరు ఆ వృత్తికి వన్నె తెచ్చే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉంటుందన్నారు. కనుక ఆ బాధ్యతను సక్రమంగా నెరవేర్చి సమాజంలో గౌరవాన్ని పొందాలని సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదరిక నిర్మూలన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, మున్సిపల్ మాజీ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, స్వయం సహాయక బృందాలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని సందర్శించిన పీడీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సచివాలయం-3ని శుక్రవారం డీఆర్డీఏ పీడీ నాగరాజకు మారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్-2047లో భాగంగా ఉదయగిరి నియోజకవర్గానికి తాను ప్రత్యేకాధికారిణిగా వ్యవహరిస్తున్నానన్నారు. నియోజకవర్గంలో ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ నుంచి ఎనిమిది మండలాల్లో కార్యకలాపాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వింజమూరు, ఉదయగిరి సచివాలయాల్లో వసతులు పరిశీలించడం జరిగిందన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి అనంతరం కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరాజు, వీఆర్వో బిల్లుపాటి వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మామూళ్ల మత్తులో జోగుతున్న సేల్ టాక్స్ అధికారులు

## నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారస్తులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా పైపులు వ్యాపారస్తులు తమ వ్యాపారాలు అక్రమంగా కొనసాగించుకుంటున్నారు. వారి లైసెన్సులు తల్లిదండ్రుల పేరు మీద ఉన్నప్పటికీ వారి మరణాంతరం ఆ లైసెన్స్ మీదే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కమర్షియల్ ట్యాక్స్ అధికారులకు తెలిసినప్పటికి కూడా వారు అవి ఏమి పట్టించుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతూ.. మామూళ్ల మత్తులో జోగుతున్నారని కావలి పట్టణంలో ప్రచారంలో ఉంది. ఎన్నిసార్లు దీనిపై నియంత్రణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పత్రికల్లోనూ, సోషల్ మీడియాలో ప్రచురించినప్పటికీ కూడా అధికారులు మౌనం వహిస్తున్నట్లు సమాచారం. ఈ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి.

**అనేది ప్రశ్నార్థకంగా మారింది :** సంవత్సరాల తరబడి ఆ లైసెన్సులతోనే వ్యాపారం చేస్తూ లక్షల్లో ఆదాయాన్ని గడిస్తూ ప్రభుత్వానికి చెల్లించవలసిన టాక్స్‌లు చెల్లించడం లేదని తోటి వ్యాపారస్తులు ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఏది ఏమైనప్పటికీ అధికారులు బాధ్యతరాహిత్యంగా ఉండడం వల్ల వారు మామూళ్ల మత్తులో జోగుతున్నట్లు.. వాటి వలనే వల్లనే వ్యాపారస్తులు




విచ్చలవిడిగా తమ చీకటి వ్యాపార కార్యకలాపాలు విస్తరించుకుంటూ.. లక్షల్లో వ్యాపారాలు జరిగించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఏసీబీ అధికారులు కాస్త వ్యాపారస్తులపై, అధికారులపై సమగ్ర విచారణ జరిగితే ఎవరు.. ఏమిటి.. ఎక్కడ ఎంత నగదు చేతులు మారుతున్నాయి.? అని విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని, తోటి వ్యాపారస్తులు ప్రజలు తమ మనసులో భావాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# మార్గదర్శకులుగా ముందుకురావడం సంతోషదాయకం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో మార్గదర్శకులుగా పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకురావడం అత్యంత సంతోషదాయకమని, అందరికీ స్ఫూర్తిదాయకమని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పి4 కార్యక్రమం రూపొందించి తద్వారా దాతలను మార్గదర్శకులుగా, పేదకుటుంబాలను బంగారుకుటుంబంగా నామకరణం గావించి మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విధితమే. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఈనియోజకవర్గంలో దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మార్గదర్శకులుగా రావాలని పిలుపునిచ్చారు. దాంతో నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు దాతలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా బాధ్యతలు స్వీకరించారు. వారందరినీ ప్రత్యేక కార్యక్రమంలో

## అందరికీ స్ఫూర్తిదాయకం : ఆత్మకూరు ఆర్డీవో పావని

స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో ఆయా మండలాల తహశిల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ మార్గదర్శకులుగా వచ్చిన వారు నిరుపేదకుటుంబాలను దత్తత తీసుకోనున్నారని, ఆయా కుటుంబాలను అన్నివిదాలా అభివృద్ధిపరిచేలా కృషిచేస్తారని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆమేరకు మార్గదర్శకులు తమ ప్రాంతంలోని గుర్తించిన బంగారుకుటుంబం నిరుపేదలను దత్తత తీసుకోవాలని, ఆయా కుటుంబాల్లో అందరూ పిల్లలు చదువుకునేలా, వారందరికీ ఆరోగ్యం అందేలా, అన్ని ప్రభుత్వ సంక్షేమకార్యక్రమాల ఫలాలు అందేలా చూడాలని, వారికి అన్ని అంవాలపట్ల అవగాహన పెంపొందించాలని, ఆకుటుంబాల ఆర్థికాభివృద్ధికి, ఉపాధికి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ పి4 కార్యక్రమం మంచిదని, పేదరికనిర్మూలనకు దోహదపడుతుందని, ముఖ్యమంత్రి దూరాలోచన మేరకు రూపొందించారని, పేదకుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులు అక్ష్యంమేరకు తమవంతుగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు తహశిల్దారు పి.పద్మజాకుమారి, ఎంపిడివో పి.రఫీఖాన్, అనంతసాగరం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఏఎస్‌పేట ఎంపిడివో పి.ప్రసన్నకుమారి, సంగం తహశిల్దారు బి.సోమ్లానాయక్, పలువురు తహశిల్దార్లు, ఎంపిడివోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణాదేవిగా జ్వాలాముఖిఅమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తరబలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖిఅమ్మవారి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదవరోజు శుక్రవారం ఉదయం 6గంటలకే మంగళవాయిద్యాలతో తోరబంధన, గణపతిపూజా, పుణ్యాహవచనం, అఖండదీపారాధన, జ్వాలాముఖిఅమ్మవారి మంగళస్నానం, విశేష అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి ఖడ్గమాలవిశేషపూజలు, మహిళలతో పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని శ్రీ గాయత్రీదేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా గుడి మోహన్-కామేశ్వరమ్మ దంపతులు వ్యవహరించారు. ఉభయకర్తల ఇంటివద్ద నుండి భాజాభజంత్రీలు, బాణాసంచాలతో ఊరేగింపుగా ఉభయాన్ని ఆలయానికి చేర్చారు. ఆలయ ప్రధానఅర్చకులు పి.శివకుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించారు.

## బీసీ కాలనీలో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం బిసికాలనీలో శుక్రవారం వైద్య,ఆరోగ్య సిబ్బంది ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. అందరూ డ్రైడేగా పాటిస్తున్నారా లేదా అని వారు పరిశీలించి అక్కడి ప్రజలకు పలు సూచనలు చేశారు. నివాసాల అంచుల్లో, మద్య, ఇళ్ళలో నీటి నిల్వలను వారు పరిశీలించారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం అన్నింటిలో నీటిని ఖాళీచేసి డ్రైడేగా పాటించాలని వారు సూచించారు. ఆత్మకూరు అర్బన్ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా ఆదేశాల మేరకు హెచ్‌యివో సిద్ధం సుధాకర్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించి పరిశీలించడంతోపాటు అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉంటే దోమలు ఉత్పత్తి అవుతాయని, తద్వారా మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యు తదితర వ్యాధులు సంక్రమిస్తాయని వారు పేర్కొన్నారు. ఇళ్ళలో పాత టైర్లు, తొట్లు, ఖాళీ డబ్బాలు తదితరాలు వాడకంలో లేనివాటిని బయట పడేయాలని వారు సూచించారు. వారంరోజులపాటు నీరు నిల్వ ఉంటే ఎడిసిన్ దోమలు ఉత్పత్త అవుతాయని, వాటి ద్వారా వ్యాధులు సంక్రమిస్తాయని సుధాకర్ పేర్కొన్నారు. అందరూ జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని, వేడిగా తాజాగా ఉన్న ఆహారపదార్థాలను భుజించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఏ జి.రవీంద్ర, ఏఎన్‌ఎం రాఘవరాణి, ఆశాకార్యకర్త మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలఅధ్యాత్మికతకు అండగా మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆలయాల ఆధ్యాత్మికతకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిలిచారని, ఆయన సారధ్యంలో దేవాదాయశాఖ దూసుకెళుతుందని, ఆయన తన శాఖలో నూరుశాతం విధులను విజయవంతంగా నిర్వహిస్తున్నారని సర్వత్రా కొనియాడుతున్నారు. తాజాగా ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో దాదాపు 100 కుపైగా ఆలయాలకు ఐదులక్షల రూపాయలవంతున నిధులు మంజూరుచేయడంతోపాటు అర్చకులకు నెలకు 10వేల రూపాయల వంతున వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఆనం మంత్రిత్వంతో ఆ శాఖ నిర్వహణలో అనేక మార్పులు, సంస్కరణలు, నూతన నిర్ణయాలతో పరిస్థితి పూర్తిగా మారింది. ప్రభుత్వమే దేవాలయాల పరిరక్షణను బాధ్యతగా తీసుకొంది. వైసిపి హయాంలో భ్రష్టుపట్టిన ఆలయాలను కూటమి సర్కార్ ప్రక్షాళనకు చర్యలు చేపట్టింది. భక్తుల మనోభావాలకు తోడుగా ధూపదీప నైవేద్యపథకం(డిడిఎన్ఎస్) తెచ్చారు. ఈపథకం పటిష్టంగా ఆలయాల నిర్వహణకు తోడైంది. ఈపథకంద్వారా ఇప్పటివరకు 321ఆలయాలకు డిడిఎన్ఎస్ మంజూరు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 70నియోజకవర్గాల్లో ఈపథకం విస్తరించారు. గత పాలకులు హయాంలో నిర్లక్ష్యానికిగురైన నైవేద్యాలకు నోచుకోని ఎన్నో ఆలయాలకు ఆనం రామనారాయణరెడ్డి చొరవతో పురుజ్జీవనం పొందుతున్నాయి. సమాజహితానికి సంకేతంగా కామన్ గుడ్ ఫండ్ అమలులోకి తెచ్చారు. కేవలం భక్తుల అవసరాలకుమాత్రమే కాకుండా ఆలయాల అభివృద్ధి, మౌళికవసతులు అభివృద్ధికి కేంద్రబింధువుగా కామన్‌గుడ్‌ఫండ్ ఉపయోగపడుతుంది. 133సిజిఎఫ్ పనులకు 106.62కోట్లరూపాయలు మంజూరు చేశారు. 76నియోజకవర్గాలకు వర్తిస్తుంది. 21జిల్లాల్లో డిడిఎన్ఎస్ పథకం 25జిల్లాల్లో సిజిఎఫ్ పథకం ప్రయోజనకరంగా ఉంది. ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయ శాఖామంత్రి పదవి చేపట్టినప్పటినుండి ఎన్నెన్నో మార్పులు తెచ్చారు. ఆలయాల అర్చకుల వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేయగా 2260కుటుంబాలకు వేతన పెంపుతో లాభం చేకూరింది. డిడిఎన్ఎస్ పథకంద్వారా 50వేలలోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ఇచ్చే 5వేల రూపాయలను 10వేలకు పెంచారు. దాంతో 5202కుటుంబాలు లబ్దిపొందుతున్నారు. ఆలయాల ఆగమ, మతపరమైన వ్యవహారాల్లో పూర్తిస్వతంత్రత కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయవార సత్వాన్ని కాపాడడం, పునరుద్ధరణకోపం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేశారు. ప్రతి ఆలయ ట్రస్ట్‌బోర్డులో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయిబ్రాహ్మణుడు తప్పనిసరిగా చేర్చేలా ఇద్దరి సభ్యుల పెంపు నిబంధనలు రూపొందించారు. ఆలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణుల కనీసవేతనాన్ని 25వేల రూపాయలకు పెంచారు. వేదవిద్య అభ్యశించిన నిరుద్యోగులకు సంభావనానిధిగా నెలకు 3వేలరూపాయలు ఆర్థికపసాయమందిస్తున్నారు. కార్యక్రమం ద్వారా 600 మంది లబ్దిపొందుతున్నారు. ఉత్సవాలు, పండుగల సందర్భంగా భక్తులకు మరింతగా మెరుగైన సైకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. శాఖలోని అధికారులు, కార్యనిర్వహణాధికారులు పనితీరు మీద భక్తులనుండి ఫీడ్‌బ్యాక్ తీసుకునే విధంగా ఏవిఆర్ఎస్ వ్యవస్థను ప్రారంభించారు. ఇలా ఎన్నెన్నో నిర్ణయాలు, మార్పులు, సంస్కరణలు ఈ కూటమిప్రభుత్వ సమర్ధపాలనకు, బాధ్యతాయుతమైన సేవలకు బలమైన అడుగుగా ఆశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెబుతున్నారు. ఈనిర్ణయాలు ఆనం రామనారాయణరెడ్డి నిబద్ధతకు, సమర్ధతకు నిదర్శనంగా జనాలు అభిప్రాయపడుతున్నారు. వైసిపి విధ్వంసం నుండి అభివృద్ధి వికాసం వైపు కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. గత పాలనలో ఆలయాలపైదాడులు, పూజారులపై పలుచోట్ల దాడులు, హిందువులమనోభావాలను తుంగలో త్రొక్కడం, హుండీల దోపిడీ జరగ్గా ప్రసాదాల్లో బొద్దింకలు, చిడతలు, అంటూ పుకార్లు పుట్టిస్తున్నారని, నాడు దేవాలయాలకు వైసిపి రంగులు వేశారని, రధాలు తగులబెట్టడం, పవిత్రమైన తిరుమలలో అన్యమతస్థులకు పెద్దపీట వేయడం, గ్రామగ్రామాన మతమార్పిడీలు తదితర అంశాలు ఆలయసంస్కృతిని పూర్తిగా కలుషితం చేశాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కూటమి ప్రభుత్వం దేవాలయాలను కేవలం మతపరంగానేకాకుండా మన సంస్కృతీ సాంప్రదాయాలకు అనుగుణంగా నిలిపేందుకు కృషి జరుగుతుంది. భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖలో మార్పులు ఆనం రామనారాయణరెడ్డి కృషికి, చిత్తశుద్ధికి, ఆయన సమర్ధతకు నిదర్శనాలని కూడా సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు.

# బిట్రగుంటలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేయాలి

## అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలోని బిట్రగుంటలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తే రవాణా సౌకర్యాలు మెరుగవడం తోపాటు విపరీతమైన ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం అసెంబ్లీలో పేర్కొన్నారు. లాజిస్టిక్స్ రంగంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు సభాపతికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు, రైలు, వాయు, సముద్ర మార్గాల అనుసంధానంతో లాజిస్టిక్ హబ్‌లకు ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. మన రాష్ట్రం వనరులకు కొదవలేని స్థితిలో ఉందన్నారు. విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. ఇలాంటి సమయంలో మా కావలి నియోజకవర్గంలోని బిట్రగుంటలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు అత్యవసరం అని చెప్పారు. కృష్ణపట్నం పోర్టు ఇప్పటికే రాష్ట్రానికి గుర్తింపు తెచ్చుకుందని, త్వరలో రామాయపట్నం పోర్టు కూడా ప్రారంభమవుతోందని గుర్తుచేశారు. దామవరం సమీపంలో ఎయిర్‌పోర్ట్, జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ ఏర్పడుతున్నాయని వివరించారు. బిట్రగుంటలో 925 ఎకరాల రైల్వే భూమి ప్రస్తుతం ఖాళీగా ఉందని, అక్కడ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తే కంటైనర్ డిపోలు, గోదాములు, ప్యాకింగ్ సెంటర్లు, బ్రేకింగ్ యార్డులు అభివృద్ధి చేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. రామాయపట్నం పోర్టు కేవలం 28 కి.మీ, కృష్ణపట్నం పోర్టు 53 కి.మీ. దూరంలో ఉండటాన్ని ఆయన గుర్తు చేశారు. నేషనల్ హైవే కేవలం అర కిలో మీటరులోనే ఉండటంతో రవాణా సౌకర్యాలు విస్తరించనున్నాయని చెప్పారు. లాజిస్టిక్ పార్క్ ద్వారా రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు సరుకులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు త్వరగా చేరతాయని అన్నారు. జీడీపీ ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. చెన్నై, బెంగళూరు, సింగపూర్‌లలో లాజిస్టిక్ హబ్‌ల వల్ల వేలాది ఉద్యోగాలు సృష్టించబడ్డా యని, అలాంటి అవకాశాలు నెల్లూరు జిల్లాలో కూడా కలుగుతాయని ఉదాహరణగా చెప్పారు. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాలతోపాటు మొత్తం నెల్లూరు మెట్ట ప్రాంత ప్రజలకు ఉప యోగపడేలా బిట్రగుంటలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థుల డేను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ దాంశెట్టి సుదీర్ నాయుడు హాజరయ్యారు. పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులు కళాశాల సెక్రెటరీ సురేష్‌బాబును అభినందనలతో ఆహ్వానించారు. అనంతరం సెక్రటరీ మాట్లాడుతూ.. ఫ్రెషర్స్ డే అనేది కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలకడానికి మాత్రమేనని కళాశాల కుటుంబంలో భాగస్వాములు చేయడానికి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి నిర్వహించే ఒక మంచి కార్యక్రమం అని కొత్త విద్యార్థులకు మరుపురాని అనుభూతిని అందిస్తుందని వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఇది ఒక వేదిక అని తెలిపారు. అంతేకాకుండా కళాశాలలో కొత్త స్నేహాలు పెంచుకునేందుకు ఎంతో ఈ ఫ్రెషర్స్ డే ఉపయోగపడుతుందని మంచికి ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ టీవీ రావు మాట్లాడుతూ, ఫ్రెషర్స్ డే అంటే కొత్త విద్యార్థులను స్వాగతించడం స్నేహపూర్వకంగా వారిని కలవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచడం సృజనాత్మకతను ప్రోత్సహించడం మరి వారిలో ఉండే ఆత్మవిశ్వాసాన్ని ప్రతిభను ప్రదర్శించే వేదికే విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి ఇది ఒక వేదికని తెలిపారు. సీనియర్లు జూనియర్లు ఒకరినొకరు తెలుసుకొని బంధాలు ఏర్పరచుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు. సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులు నృత్యాలు ఫ్యాషన్ షోలు ఇతర కళారూపాలను ప్రదర్శిస్తారు. ఆటలు, పోటీలు కొత్తవారిని ప్రోత్సహించడానికి, వాటిలో స్నేహాన్ని పెంపొందించడానికి వివిధ ఆటలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఆర్వి రమణయ్య, కళాశాల ఏఓ జి.రమేష్ బాబు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్, అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్టప్రాంతంలో విద్యకు నరసింహారెడ్డి కృషి ఎనలేనిది

## ఉద్యోగులకి పదవీవిరమణ సాధారణమే : మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వఉద్యోగికి పదవి విరమణ సహజం అని పదవి కాలంలో అతను కనబరిచిన ప్రతిభ చిరస్థాయిగా నిలుస్తుందని అందుకు నిదర్శనం నేడు పదవి విరమణ చేస్తున్న నరసింహారెడ్డి ఉదాహరణ ఉదయగిరి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో జరిగిన మేకపాటి రాజమోహన్ రెడ్డి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఫిజిక్స్ అధ్యాపకులు ఆకుల నరసింహారెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. నరసింహారెడ్డి విద్యార్థులను తీర్చి దిద్దిన విధానమే ఈ సభలో ఆయనకు లభిస్తున్న గౌరవమే నిదర్శనం అన్నారు. మెట్ట ప్రాంతంలోమంచి అధ్యాపకుడు పదవీవిరమణ పొందడం బాధాకరం అన్నారు. అనంతరం ఆకుల నరసింహారెడ్డిని ఘనంగా సన్మానం చేసి, ఆయన విద్యార్థులకి చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గంలో విద్య ద్వారానే వెనుకబడిన కుటుంబాలు బాగుపడతాయని తలచి నియోజకవర్గం ప్రజలకి విద్యను అందించడము కోసం మా అన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి 18 యుపి పాఠశాలలకి డొనేషన్ ఇవ్వడం, 12 జిల్లా పరిషత్ పాఠశాలలకి డొనేషన్ ఇవ్వడం, నవోదయ కళాశాల నిర్మాణంకి 45 ఎకరాల తమ సొంత భూమిని ఇవ్వడం, ఇంజనీరింగ్ కలాశాల నడిపి వేలాదిమంది ఉదయగిరి నియోజకవర్గం విద్యార్థులకి భవిష్యత్ ఇవ్వడం, తదనంతరం గౌతమ్ బాబు కాలం చేశాక 274 కోట్ల విలువ చేసే తమ సొంత ఇంజనీరింగ కలశాల ప్రభుత్వంకి గౌతమ్ బాబు పేరు మీద ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న తను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద విద్యార్థులు డాక్టర్లు కావాలని 17 మెడికల్ కాలేజీలు తెచ్చి 5 పూర్తి చేసి, మిగతావి నిర్మాణ దశలో ఉంటే నేడు ప్రైవేటీకరణ పేరుతో మెడికల్ వంటి విద్యను పేద విద్యార్థులకి దూరం చేసే కుట్ర కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. పదవీవిరమణ పొందిన ఆకుల నరసింహా రెడ్డి మిగతా జీవితం కూడా కుటుంబ సభ్యులతో కలిసి, ఆనందంగా ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ స్వామి ఎస్‌వి యూనివార్సిటీ ప్రొఫెసర్స్, అధ్యాపకులు, మిత్రబృందం పాల్గొన్నారు.

# దగదర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దగదర్తిలో త్వరలో నిర్మించబోతున్న అంతర్జాతీయ విమానాశ్రయం దృష్ట్యా దానికి కిలోమీటర్ దూరంలో ఉన్న దగదర్తి (అల్లూరు రోడ్) రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కి బీజేపీ నేత డాక్టర్ మహేంద్ర యాదవ్ లేఖ రాశారు. లేఖలో ప్రస్తుతం ఈ రైల్వే స్టేషన్లో పాసెంజర్ రైళ్లు మాత్రమే ఆగుతున్నాయని, దగదర్తి విమానాశ్రయం ఏర్పాటు దృష్ట్యా రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులు అభివృద్ధి చేసి ఎక్స్‌ప్రెస్, మెమో రైళ్లు సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిని కోరారు. దగదర్తి మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అని ప్రస్తుతం ఇక్కడ రెండు పారిశ్రామిక వాడలు ఉన్నాయని, మెడిటెక్ జోన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, బీఎంఆర్, జీఆర్‌ఐ సంస్థలు కూడా ఈ ప్రాంతంలోనే ఉన్నాయని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఈ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రైల్వే స్టేషన్ పేరు అల్లూరు రోడ్ బదులుగా దగదర్తి రైల్వే స్టేషన్‌గా పేరు మార్చి ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తేవాలని కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ స్టేషన్ జాతీయ రహదారికి పక్కనే ఉండటం వలన ప్రయాణికుల రాకపోకలకు సులభతరంగా ఉంటుందని అన్నారు. ఈ అభివృద్ధి విషయం పై త్వరలో కేంద్ర రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు 'ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ ఎంపీ సిఎం రమేష్‌ని కూడా కలుస్తామని డాక్టర్ మహేంద్ర యాదవ్ తెలిపారు.

## గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లల కోసమే..

# రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని శుక్రవారం అల్లిపురం నందు 5 అంగన్వాడి కేంద్రాల్లో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాలు ఐసీడీఎస్ సూపర్వైజర్ వి.శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పిల్లల ఆరోగ్యం గర్భిణీ స్త్రీల పోషణ, సంరక్షణ మహిళల బాధ్యతే కాదు పురుషులు కూడా ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. తండ్రిగా పిల్లల ఆరోగ్యం ఆహారం నిద్రపై శ్రద్ధ వహించాల్సినదిగా తెలియజేశారు. అలాగే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని సరైన సమయానికి తీసుకునే విధంగా చూడాలని తెలియజేశారు. అదేవిధంగా సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించడం, వారి అవసరాలకు తోడుగా ఉండడం పురుషుల యొక్క బాధ్యతగా చేయాలని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పలు విషయాలను పురుషులకు తలులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగ లక్ష్మి, అనురాధ, వెంకటరత్నమ్మ,అనూష, స్వాతి ఆశా వర్కర్లు టి.పద్మ, అరుణ కుమారి, అంగన్వాడి హెల్పర్లు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రం ఈదూరు ఈశ్వరమ్మ రాష్ట్ర ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ నందు ఈనెల 28వ తేదీన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు శుక్రవారం **మేజర్‌న్యూస్‌**కు తెలియజేశారు. ఈస్కూల్లో చదువుకున్న 1994–95 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పైకి వచ్చి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. పూజా కార్యక్రమాలు, గురువులకు సన్మానం, బాల్యదశ జ్ఞాపకాలు, ఆటలపాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# అద్దె బకాయిలు ఉంటే నోటీసులు ఇవ్వండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక 6వ డివిజన్ పప్పుల వీధి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మిద్దెపై ఉన్న సచివాలయాలను శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, స్టేషనరీ సామాగ్రిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దె దుకాణదారులను కమిషనర్ విచారించారు. అద్దె బకాయిలు ఉన్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి షాపులను జప్తు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు డివిజన్ పరిధిలో నూతన డ్రైన్ కాలువ ఏర్పాటుకు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పరిశీలించారు. వివిధ ప్రాంతాలలో డ్రైను కాలువల నిర్వహణను కమిషనర్ తనిఖీ చేశారు. ఖాళీ స్థలం పన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని, బకాయిలు ఉన్న స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు శ్రీధర్, నాయకులు, నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేదగిరి క్షేత్రంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించేందుకు వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ రాపూరు శేఖర్, టీడీపీ నాయకులు వేణు నాయుడు, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మిగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీమహాలక్ష్మి అలంకారం చేయుట జరిగింది. శ్రీ మహాలక్ష్మి అలంకారంకు ఉభయకర్తలుగా శ్రీ గుత్తా శివశ్రీరామ నెల్లూరు వారు వ్యవహరించారు. తదుపరి అనంతరం సంపుటీకరణ చండీహోమం జరిగినది. సంపుటీకరణ చండీ హోమం ఉభయకర్తలుగా శ్రీ ముంగమూరు శ్రీహరి రెడ్డి-శ్రీమతి రోహిణి వ్యవహరించారు. శ్రీ సుందరేశ్వరస్వామి ఆలయం నందు శ్రీ లలితా కుంకుమార్చన/ మహా న్యాసంకు ఉభయకర్తలుగా బోగు సత్యనారాయణ, రజని వ్యవహరించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పాలంకారంకు ఉభయకర్తలుగా డక్కా శ్రీకాంత్, రామతోటి లక్ష్మీతనూజ వ్యవహరించారు. విశేష సంఖ్యలో భక్తులు ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నదానం స్థలంలో భక్తుల కొరకు నూతన టాయిలెట్స్ బ్లాక్ నిర్మించుట జరిగింది. నూతన టాయిలెట్స్ బ్లాక్‌ను దేవస్థాన కార్యనిర్వహణాధికారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విచ్చేసి దాతలను అభినందించారు. నూతన టాయిలెట్స్ బ్లాక్ నిర్మాణ దాతలుగా గడ్డం రత్నయ్య, సుజాతమ్మ వ్యవహరించారు. భక్తుల కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఏలూరు శిరీష, మిగిలిన సభ్యులు ఏర్పాట్లను పర్య వేక్షించారు.

## మహాలక్ష్మిఅలంకారంలో కామాక్షమ్మ అమ్మవారు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత దేవాలయంలో శుక్రవారం అశ్వీజ శుద్ధ విద్య కామాక్షమ్మ అమ్మవారు భక్తులకు మహాలక్ష్మిఅలంకారంలో దర్శనమిచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి సమేత అమ్మవారుకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శరవణను అభినందించిన ప్రిన్సిపాల్



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అగ్రిసెట్ 2025 కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలో సోమశిల వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లొమా కళాశాలకు చెందిన కావేరి పాకం శరవణ ఏపీలో మొదటి ర్యాంక్ సాధించిన విషయం విధితమే. బుధవారం సోమశిల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీలో మొదట ర్యాంక్ సాధించిన శరవణ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పల్లంరాజు మెమెంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే.పల్లం రాజు మాట్లాడుతూ.. ఈ కళాశాలలో చదివిన మణికంఠకు 15ర్యాంక్, నవీన్ 52 ర్యాంక్, వరుణ్ సందేశ్ 65వ ర్యాంక్, మనోజ్ 69ర్యాంక్, పవన్ 145 ర్యాంక్, మౌనిష్ 211 ర్యాంక్ సాధించినట్లు అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, బోధనేతర సిబ్బంది అభినందించారు. రాబోవు రోజుల్లో ఇలాంటి ర్యాంకులు మరిన్ని సాధించాలని విద్యార్థులు ఉద్దేశించి అన్నారు.

## శివాలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజైనశుక్రవారం కోలాహలంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళ చెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ గాయత్రీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పీఠార్చనపూర్వక సామూహిక లలితాసహస్రనామ కుంకుమార్చనను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికంగా పాల్గొనగా మహిళా భక్తులు మరింతగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు మేళ్ళచెరువు సంతోష్‌కుమార్‌స్వామి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా అలంకరణలలో అమ్మవార్లు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగాఐదో రోజు శుక్రవారం ఆలయాల్లో అమ్మవార్లు మహాలక్ష్మి దేవిగా విశేషఅలంకరణలలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సంతాన లక్ష్మి ఆలయంలోఅమ్మవారు, పార్వతి పరమేశ్వర ఆలయంలో అమ్మవారిని ఐదులక్షలతో మహాలక్ష్మి దేవిగా, భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## స్కంద మాత అలంకారంలో మానసా దేవి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** సర్ప దోషం వంటి దోషాలను సైతం నిర్మూలించగలిగే మహాశక్తి అవతారమే మానసా దేవి ఆమెను పూజిస్తే అన్ని ఆటంకాలు పోతాయని ప్రాంత ప్రజల ప్రగాఢ నమ్మకం. వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు సందర్భంగా ఐదవ రోజు అమ్మవారిని స్కందమాత అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా వరికుంటపాడులోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని శ్రీ సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ, మహా నైవేద్యం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఆలయాలను పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతోను సుందరంగా అలంకరించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు.

## సంతాన లక్ష్మిదేవిగా భక్తులకు దర్శనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెం గ్రామంలో వేదగిరి క్షేత్రం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. ఈ సందర్భంగా దసరాలలో ఐదవ రోజు శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ పంచమి రోజున దేవస్థాన ఉభయ కర్తృత్వంలో ఆది లక్ష్మి అమ్మవారు సంతాన లక్ష్మిదేవిగా విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా దేవస్థాన ముఖ్య అర్చకులు అర్చకం మాధవగిరి భాస్కరాచార్యులు కలశ పూజ, విశేష కుంకుమార్చన శ్రీ సూక్త హోమం ఆదిలక్ష్మి అమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకం నిర్వహించారు. సంతాన లక్ష్మి అలంకార సేవలో కార్యనిర్వహణాధికారి, అర్చకులు కృష్ణమాచార్యులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులందరికీ తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు. భక్తులందరికీ అన్నదానం పథకంలోని అన్న ప్రసాదములు వితరణ జరిగింది. శనివారం ఆదిలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో దర్శనమివ్వనున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మగా కామాక్షితాయి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా 5వరోజు శుక్రవారం శ్రీ కామాక్షితాయి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పుణ్యాహవాచనం, కలశ పూజలు, రాత్రి సామూహిక కుంకుమార్చన, మహా నవావరణ పూజ నిర్వహించారు. శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్య ప్రదర్శన, విద్యుత్ దీపాలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు, త్రాగునీరు, అన్నప్రసాద వితరణ, శానిటేషన్, ఉచిత వైద్య శిబిరంను సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.